WWW.NETIDARSHINI.COM

# నేటి దర్శిని

తెలుగు దిన పత్రిక

NETI DARSHINI TV TELANGANA

రంగారెడ్డి, నల్గొండ | సంపుటి : 01 | సంచిక : 06 | గురువారం 21 - 11 - 2024 | ఎడిటర్ : కట్ట సత్యనారాయణ | పేజీలు : 4 | వెల : 3

## నష్టపరిహారం కోరవచ్చు



నేటి దర్శిని, హైదరాబాద్ : సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం పటేల్‌గూడలోని పట్టా భూముల్లో చట్టప్రకారం నిర్మించిన ఇండ్లను హైడ్రా అక్రమంగా కూల్చివేస్తే బాధితులు సంబంధిత అధికారుల నుంచి నష్టపరిహారాన్ని కోరవచ్చని హైకోర్టు స్పష్టం చేసింది. పటేల్‌గూడలో సర్వే నంబర్ 6లోని ప్రైవేట్ భూమితోపాటు సర్వే నంబర్ 12లోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి హద్దులు తేల్చాలని సర్వే శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌ను ఆదేశించింది. ఆ సర్వే పూర్తయ్యే

2

## నీవో గంజాయి మొక్కవి



### నీ పార్టీ వాళ్లే నిన్ను పీకి పారేస్తారు: ఎర్రబెల్లి

నేటి దర్శిని, హైదరాబాద్ : తెలంగాణలో నీవో గంజాయి మొక్కవు.. నీ పార్టీ వాళ్లే నిన్ను పీకి పారేస్తారు. నీ పార్టీలో వారే నిన్ను లెక్కచేయడం లేదు. 30 సార్లు ఢిల్లీకి వెళ్లినవ్. రాహుల్‌గాంధీ, సోనియాగాంధీలే నీకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదు. అలాంటి నువ్వు కేసీఆర్‌ను మళ్లీ మొలకెత్తనివ్వనంటావా?.. సరే చూద్దాం" అంటూ బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి ఎర్రబెల్లి

2

## ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారింది




నేటి దర్శిని, న్యూఢిల్లీ : ఢిల్లీ నగరం గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారిందని ఢిల్లీ సీఎం అతిశీ అన్నారు. ఢిల్లీ లా అండ్ ఆర్డర్‌ను చేతిలో పెట్టుకుని కేంద్రం ఏం చేస్తోందని ఆమె మండిపడ్డారు. ఇటీవల ఢిల్లీలో హత్యకు గురైన యువకుడి కుటుంబాన్ని పరామర్శించిన అతిశీ.. కేంద్ర మంత్రి అమిత్ షాపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఢిల్లీలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ఇటీవల

2

## నీకూ కుటుంబం ఉంది కదా



నేటి దర్శిని, అమరావతి : తన కుటుంబాన్ని రాజకీయాల్లో లాగడంపై మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తల్లి, చెల్లిపేరుతో ఎందుకు రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం జగన్ మీడియాతో మాట్లాడుతూ.. షర్మిలపై బాలకృష్ణ తప్పుడు ప్రచారం

2

## ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్ ఫ్రం హోమ్



నేటి దర్శిని, న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరుకోవడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. కాలుష్య తీవ్రతను తగ్గించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది.

2

## లాయర్‌ను కొడవలితో నరికిన అసిస్టెంట్



నేటి దర్శిని, చెన్నై: ఒక లాయర్‌పై అతడి అసిస్టెంట్ కొడవలితో దాడి చేశాడు. కోర్టు బయట అంతా చూస్తుండగా తల, మెడపై నరికాడు. తీవ్రంగా గాయపడిన ఆ న్యాయవాది ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు.
తమిళనాడులోని కృష్ణగిరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. బుధవారం ఉదయం జిల్లా కోర్టు బయట

2



**దేశంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న నగరాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. తర్వాత స్థానాల్లో బెంగళూరు, ముంబై నగరాలు నిలిచాయి. ఈ రిపోర్టును నైట్ ఫ్రాంక్ ఇండియా రూపొందించిన ప్రైమ్ సిటీ సూచీ వెల్లడించింది.**

- ముంబై,ఢిల్లీని పక్కకు నెట్టేసి అగ్రస్థానంలో నిలిచిన భాగ్యనగరం
- స్థిరాస్తి రంగంలో హైదరాబాద్ అగ్రస్థానం



# హైదరాబాదే నెంబర్ వన్

నేటి దర్శిని, హైదరాబాద్ : దేశంలోనే అత్యంత వేగంగా విస్తరిస్తున్న ప్రధాన నగరాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో నిలిచింది. ఆరు ప్రధాన నగరాల్లో హైదరాబాద్ అగ్రస్థానంలో ఉండగా బెంగళూరు రెండో స్థానంలో నిలిచిందని నైట్ ఫ్రాంక్ ఇండియా రూపొందించిన ఇండియా ప్రైమ్ సిటీ సూచీ రిపోర్టు వెల్లడించింది. తర్వాతి స్థానాల్లో ముంబై, ఢిల్లీ, అహ్మదాబాద్, చెన్నై ఉన్నాయని రిపోర్టు తెలిపింది. మౌలిక సదుపాయాలు స్థిరాస్థి రంగం విస్తరణ, ప్రభుత్వ విధానాలు-పరిపాలన, జనాభా పెరుగుదల వంటి అంశాల ప్రాతిపదికన ఆయా నగరాలు విస్తురిస్తున్న తీరును ఈ రిపోర్టు విశ్లేషించింది. ఈ ఆరు ప్రధాన నగరాలు వేగంగా విస్తరిస్తూ దేశ సత్వర ఆర్థికాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని నైట్ ఫ్రాంక్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గులామ్ జియా తెలిపారు. హైదరాబాద్ లో గత దశాబ్ద

2

## పోలింగ్ బూత్ వద్ద గుండెపోటుతో అభ్యర్థి మృతి



నేటి దర్శిని, ముంబై: మహారాష్ట్ర అసెంబ్లీ పోలింగ్ సందర్భంగా విషాద సంఘటన జరిగింది. ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిల్చొని ఉన్న స్వతంత్ర అభ్యర్థి

2

## రష్యాపై ఉక్రెయిన్ క్షిపణి దాడి



నేటి దర్శిని, డెస్క్ : పాశ్చాత్య దేశాలు సరఫరా చేసిన క్షిపణులను ఉపయోగించి ఉక్రెయిన్ ప్రభుత్వం రష్యాపై తొలి దాడి చేసింది. రష్యాపై లాంగర్ రేంజ్ క్షిపణులను ప్రయోగించేందుకు అమెరికా అధ్యక్షుడు బైడెన్

2

# ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు అడ్డాగా మారింది

మొదటిపేజీ తరువాయి

సుందర్‌నగరిలో ఇద్దరు యువకులు ఓ మహిళను వేధిస్తుండగా ఆమె కుటుంబీకులు, బంధువులు మందలించి పంపించారని, అది మనసులో పెట్టుకున్న ఆ ఇద్దరు యువకులు తిరిగి కత్తులతో వచ్చి దాడికి పాల్పడ్డారని, ఆ దాడిలో 28 ఏళ్ల వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడని అతిశీ వెల్లడించారు. ఇవాళ మృతుడి కుటుంబాన్ని కలిసిన ఆమె రూ.10 లక్షల పరిహారం ప్రకటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆమె.. ఢిల్లీ గ్యాంగ్‌స్టర్లకు రాజధానిగా మారిందని, నేరస్థులు, దోపిడీదారులు, గూండాలకు భయం లేకుండా పోయిందని అన్నారు. నేరస్థులపై పోలీసులు కఠిన చర్యలు తీసుకోకపోవడంతో నేరాలు పెరుగుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా నుంచి తాను ఓ విషయం తెలుసుకోవాలని అనుకుంటున్నానని, ఢిల్లీ శాంతిభద్రతల బాధ్యత ఆయన చేతుల్లో పెట్టుకుని ఏం చేస్తున్నారని అతిశీ ప్రశ్నించారు. ఆయనకు ఎన్నికల ప్రచారం మీద ఉన్న ధ్యాస ఢిల్లీలో శాంతిభద్రతలపై లేదని విమర్శించారు.

# హైదరాబాదే నెంబర్ వన్

మొదటిపేజీ తరువాయి

కాలంలో నివాస స్థిరాస్తి రంగం పందశాతం చొప్పున వార్షిక వృద్ధి నమోదు చేసినట్లు రిపోర్టులో పేర్కొంది. 2023లో 11శాతం వృద్ధి సాధించినట్లు తెలిపింది. పెట్టుబడిదారులు, వినియోగదారులు కూడా ఇక్కడ స్థిరాస్తులను సొంతం చేసుకునేందుకు ఆసక్తిని ప్రదర్శిస్తున్నట్లు పేర్కొంది. రవాణా సదుపాయాలు బహుముఖంగా విస్తరించడం హైదరాబాద్ నగర విస్తరణకు స్థిరాస్తి రంగ వృద్ధికి దోహదపడుతున్నట్లు తెలిపింది.వాణిజ్య ఆస్తులకు గిరాకీ బెంగళూరులో అధికంగా ఉన్నట్లు ఈ రిపోర్టులో తెలిపింది. బెంగళూరులో దేశ, విదేశీ సంస్థలెన్నో కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఉద్యోగాల సంఖ్య ఎంతో ఎక్కువగా ఉంది. నిరుద్యోగం తక్కువగా ఉంది. విదేశీ పెట్టుబడులను బెంగళూరు నగరం అధికంగా ఆకర్షిస్తోందని పేర్కొంది. అందువల్ల స్థిరాస్తి రంగం బెంగళూరు అభివృద్ధికి చోదక శక్తిగా మారినట్లు ఈ నివేదిక విశ్లేషించింది.



# లాయర్‌ను కొడవలితో నరికిన అసిస్టెంట్

మొదటిపేజీ తరువాయి

న్యాయవాది కన్నన్‌పై అతడి సహాయకుడు ఆనంద్ కుమార్ కొడవలితో దాడి చేశాడు. ఆ లాయర్ తల, మెడపై నరకాడు. దీంతో తల, మెడ, ముఖంపై తీవ్రగాయాలయ్యాయి. రక్తం కారుతూ రోడ్డుపై పడిన లాయర్ కన్నన్‌ను తోటి న్యాయవాదులు వెంటనే ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఆయన పరిస్థితి విషమంగా ఉన్నట్లు డాక్టర్లు తెలిపారు. కాగా, లాయర్‌పై దాడి చేసిన నిందితుడు ఆనంద్ కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. వ్యక్తిగత శత్రుత్వమే ఈ దాడికి కారణమని తెలిపారు. వారిద్దరి మధ్య గతంలో వ్యక్తిగత వివాదాలు ఉన్నాయని చెప్పారు. పోలీస్ స్టేషన్, కోర్టుకు వెళ్లిన వారిద్దరూ ఆ తర్వాత రాజీపడ్డారని పోలీస్ అధికారి వెల్లడించారు. మరోవైపు ఈ సంఘటనపై న్యాయవాదులు నిరసన వ్యక్తం చేశారు. నిందితుడ్ని కఠినంగా శిక్షించాలని, లాయర్లకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కాగా, కొందరు వ్యక్తులు రికార్డ్ చేసిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# నష్టపరిహారం కోరవచ్చు



వరకు అక్కడ యథాతథస్థితిని కొనసాగించాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. సర్వే నంబర్ 12లోని ప్రభుత్వ భూమిలో ఇప్పటికే ఎవరైనా నివసిస్తున్నట్లయితే క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవచ్చని, ఆ దరఖాస్తులపై అధికారులు చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నది. పటేల్‌గూడలోని తమ ఇండ్లను హైడ్రా అధికారులు చట్టవిరుద్ధంగా కూల్చేస్తున్నారంటూ హైకోర్టులో దాఖలైన 22 పిటిషన్లపై జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి బుధవారం విచారణ జరిపారు. ఆ గ్రామంలోని సర్వే నంబర్ 6లో పట్టా భూములను కొనుగోలు చేశాక ఇండ్ల నిర్మాణాల కోసం పిటిషనర్లు ల్యాండ్ కన్వర్షన్ చేయించుకున్నారని, అన్ని అనుమతులు పొందాకే ఇండ్లను నిర్మించుకున్నారని వారి తరఫు న్యా యవాదులు వివరించారు. ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదన వినిపిస్తూ.. పిటిషనర్ల ఇండ్లు సర్వే నంబర్ 12లోని ప్రభుత్వ భూమి లో ఉన్నాయని తెలిపారు. ఆ భూమిని మం డల సర్వేయర్ సర్వే చేశాక పిటిషనర్లకు నోటీసులు ఇచ్చామని, ఆ తర్వాతే కూల్చివేతలు చేపట్టామని చెప్పారు. హైకోర్టు స్పందిస్తూ.. తాము కొనుగోలు చేసిన భూమికి సంబంధించిన సేల్ డీడ్‌లు ఉన్నాయని, నాలాతోపాటు ఇతర అనుమతులన్నీ పొందాకే ఇండ్లు నిర్మించుకున్నామని పిటిషనర్లు చెప్తున్నారని గుర్తుచేసింది. ఆ రెండు సర్వే నంబర్లలో సర్వే చేసి, హద్దులు నిర్ణయించాలని ఆదేశించింది.

# నీకూ కుటుంబం ఉంది కదా



మొదటిపేజీ తరువాయి

చేయించలేదా అని జగన్ ప్రశ్నించారు. ఐటీడీపీ పేరుతో తమ కుటుంబంపై తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై, తన తల్లి, చెల్లిపై అసభ్య పోస్టులు పెట్టారని మండిపడ్డారు. వ్యక్తిత్వ హననం చేసేలా పోస్టులు పెట్టారని చెప్పారు. ఉదయ్ భూషణ్ అనే ఐటీడీపీ కార్యకర్తతో తన కుటుంబాన్ని తిట్టించారని తెలిపారు. వర్రా రవీందర్ రెడ్డి పేరుతో ఫేక్ అకౌంట్లు క్రియేట్ చేయించారని.. ఆర్జీవీపై తప్పుడు కేసులు పెట్టారని మండిపడ్డారు. సెన్సార్ బోర్డు అనుమతితోనే ఆర్జీవీ సినిమాలు విడుదల చేశారని తెలిపారు. వర్మకు సెన్సార్ బోర్డు అనుమతి ఉందని చెప్పారు. చంద్రబాబు ఎల్లో బ్యాచ్ ఏ సినిమాలైనా తీయొచ్చా అని ప్రశ్నించారు. నీకు కుటుంబం ఉంది కదా.. మీ తల్లిదండ్రులను ఎప్పుడైనా రాష్ట్ర ప్రజలకు చూపించావా అని చంద్రబాబును జగన్ ప్రశ్నించారు. ఎప్పుడైనా ఇంటికి పిలిచి రెండు పూటలా భోజనం పెట్టారా అని నిలదీశారు. వాళ్లు కాలం చేస్తే తలకొరివి పెట్టావా అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# గుండెపోటుతో అభ్యర్థి మృతి

మొదటిపేజీ తరువాయి

అభ్యర్థి గుండెపోటుతో మరణించాడు. బీడ్ నియోజకవర్గంలో ఈ సంఘటన జరిగింది. బీడ్‌కు చెందిన బాలాసాహెబ్ షిండే స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాడు. బుధవారం పోలింగ్ సందర్భంగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ఛత్రపతి షాహూ విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఓటింగ్ కేంద్రం వద్దకు వచ్చాడు. లైన్‌లో నిల్చున్న అతడు ఉన్నట్టుండి నేలపై పడిపోయాడు. కాగా, బాలాసాహెబ్ షిండేను తొలుత స్థానిక హాస్పిటల్‌కు, ఆ తర్వాత ఛత్రపతి శంభాజీ నగర్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిశీలించిన వైద్యులు గుండెపోటుతో చనిపోయినట్లు చెప్పారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఆయన మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల సమయంలో అభ్యర్థి మరణిస్తే ఆ నియోజకవర్గంలో ఓటింగ్‌ను వాయిదా వేయవచ్చు. అయితే ఈసీ ఇప్పటి వరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

# నీవో గంజాయి మొక్కవి

మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సీఎం రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. హనుమకొండలో ఆయన మాట్లాడారు. వరంగల్ సభలో రేవంత్‌రెడ్డి తన స్థాయిని మరిచి కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. మంత్రులు, ఎమ్మెల్యేలే ఆయన మాట వినడం లేదన్నారు. ఏడాదికాలంగా మంత్రివర్గ విస్తరణ కూడా చేయలేని అసమర్థుడు రేవంత్ అని విమర్శించారు. కేసీఆర్ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెల్లో ఉన్నారని, ఆయన్ను ప్రజల నుంచి దూరం చేయడం వంద మంది రేవంత్‌రెడ్డిలు వచ్చినా సాధ్యం కాదని ఆయన అన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు వర్క్‌ఫ్రం హోమ్

మొదటిపేజీ తరువాయి

తీసుకుంటోంది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో 50 శాతం మందికి వర్క్ ఫ్రం హోమ్ ప్రకటించింది. అలాగే, ప్రభుత్వ కార్యాలయాల పని వేళల్లోనూ మార్పులు చేసింది. ఫిబ్రవరి 28 వరకు ఢిల్లీ మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయాలు ఉదయం ఎనిమిదన్నర నుంచి సాయంత్రం ఐదు గంటల దాకా పని చేస్తాయని, ఢిల్లీ ప్రభుత్వ కార్యాలయాలు ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఆరున్నర దాకా పని చేస్తాయని వెల్లడించింది.

# రష్యాపై ఉక్రెయిన్ క్షిపణి దాడి



మొదటిపేజీ తరువాయి

ఉక్రెయిన్‌కు అనుమతి ఇచ్చారు. బైడెన్ అనుమతి ఇచ్చిన 24 గంటల్లోనే ఉక్రెయిన్ ప్రభుత్వం పాశ్చాత్య దేశాలు సరఫరా చేసిన క్షిపణులను ఉపయోగించి రష్యా సరిహద్దులపై తొలి దాడికి పాల్పడింది. దాంతో రష్యా త్వరలో ప్రతీకారం తీర్చుకోవచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఎందుకంటే రష్యాపై ఉక్రెయిన్ నాటో దళం పంపిన క్షిపణిని ప్రయోగించింది. ఇది తనపై పరోక్షంగా నాటో దాడిగా రష్యా భావిస్తే పరిస్థితి చేయి దాటిపోతుంది. అణ్వాయుధ రహిత దేశాలపై అణ్వాయుధాల ప్రయోగానికి రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇవాళే ఆమోదం తెలిపారు. దాంతో ఉక్రెయిన్ సహా అణ్వాయుధరహిత దేశాలపై అణ్వాయుధాలను ప్రయోగించాలని ప్రయోగించేందుకు రష్యా సైన్యానికి అనుమతి లభించింది. దీనంతటికీ కారణం ఒక విధంగా అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ అని చెప్పవచ్చు. జో బైడెన్ చేసిన తప్పిదం వల్ల ప్రపంచ స్థాయిలో అణుయుద్ధం వచ్చే ప్రమాదం పొంచి ఉంది. అమెరికా తీసుకున్న నిర్ణయం మనం నాటోతో ప్రత్యక్ష యుద్ధంలో ఉన్నామని తెలియజేస్తోందని పుతిన్ ఇప్పటికే తన కార్యవర్గంతో అన్నారు. ఇప్పుడు బైడెన్ నిర్ణయంతో ఉక్రెయిన్ క్షిపణి దాడికి పాల్పడటం రష్యాకు మరింత ఆగ్రహం తెప్పిస్తోంది.

# అప్పుల బాధ భరించలేక

నేటి దర్శిని, హైదరాబాద్ :: అప్పుల బాధ భరించలేక రంగారెడ్డి, మహబూబాబాద్ జిల్లాల్లో ఇద్దరు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. రంగారెడ్డి జిల్లా మెయినాబాద్ మండలంలోని పెద్దమంగళారం గ్రామానికి చెందిన బల్వం సిద్ధాంతిగౌడ్ (48) వ్యవసాయం చేయడంతోపాటు ప్రైవేటు ఉద్యోగం కూడా చేసేవాడు. వచ్చిన జీతంతో కుటుంబం గడవని పరిస్థితి నెలకొన్నది. వ్యవసాయం చేయడానికి అప్పులు చేసి పెట్టుబడి పెట్టడంతో నష్టం వచ్చింది. సాగు కోసం చేసిన అప్పులు తీర్చలేక కొన్ని రోజుల క్రితం ఆత్మహత్యకు యత్నించాడు. పెద్దలు మందలించడంతో కొన్ని రోజులు బాగానే ఉన్నా అప్పులు అతన్ని వెంటాడుతునే ఉన్నాయి. చేసిన అప్పులు తీర్చడానికి మార్గం లేకపోవడంతో బుధవారం ఉదయం పొలంలో ఉన్న చింత చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం గోల్ బోడ్యతండా గ్రామ పంచాయతీ పరిధిలోని గోల్‌తండాకు చెందిన రైతు లూనావత్ సురేశ్ (20)కు ఎకరం 10 గుంటల పొలం ఉన్నది. ఎకరంలో మిర్చి, 10 గుంటల్లో వరి సాగు చేశాడు. మిరప పంటకు పురుగు మందులు తదితర సాగు ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో భార్య పుస్తెలతాడు కుదువ పెట్టేందుకు ప్రయత్నించగా ఆమె నిరాకరించింది. ఈ క్రమంలో గొడవలు జరిగాయి. పంట పెట్టుబడికి డబ్బులేక, కుటుంబ కలహాలతో మనస్తాపం చెందిన సురేశ్ ఈ నెల 14న పురుగుల మందు తాగడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

WWW.NETIDARSHINI.COM
నేటి దర్శిని
తెలుగు దిన పత్రిక

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్



నూతన వధూవరులతో నాగార్జునసాగర్ మాజీ ఎమ్మెల్యే నోముల భగత్

**హాలియా,20నవంబర్(నేటిదర్శిని):** హాలియా పట్టణంలోని లక్ష్మీ నరసింహ గార్డెన్‌లో హాలియా మున్సిపాలిటీ కో-ఆప్షన్ మెంబెర్ చెన్నుపాటి ధోమినిక్ కుమారుడు సుశ్రుత్, అర్చన వివాహ రిసెప్షన్ వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన నాగార్జునసాగర్ మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్, మాజీ ఎంపిటిసి ఉర్లగొండ వెంకటయ్య, కో ఆప్షన్ మెంబర్ చాపల సైదులు, మాజీ మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, మాజీ దేవస్థానం చైర్మన్ రామలింగయ్య, మాజీ సర్పంచ్ యడవెల్లి నాగరాజు, కొండేటి అశోక్, భాస్కర్, లింగాల అజయ్, వంశీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్ షాపుల్లో దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగ అరెస్టు

▶▶ 1,85,000 నగదు స్వాధీనం

▶▶ రిమాండ్ కు తరలింపు



**గుర్రంపోడు,నవంబర్ 20(నేటిదర్శిని):** గుర్రంపోడు మండల కేంద్రంలోని ఆదిత్య వైన్ షాపులో అక్టోబర్ 12వ తేదీన గుర్తుతెలియని దొంగలు వైన్ షాపు నుండి సుమారు పది లక్షల నగదు దొంగిలించారని వైన్ షాప్ యజమాని నరసింహారావు ఫిర్యాదు మేరకు గుర్రంపోడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును ఛాలెంజ్ గా తీసుకున్న నల్లగొండ జిల్లా పోలీసులు నల్లగొండ సిసిఎస్ పోలీసులు కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా నిందితుడైన బిస్తూ రమేష్( 28 )కాపు వీధి, చెరువు కట్ట కొవ్వూరు మండలం నెల్లూరు జిల్లా వాసిని బుధవారం విశ్వసనీయ సమాచారం మేరకు కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గుర్రంపోడు ఎస్సై మధు మరియు సిబ్బంది కానిస్టేబుల్ సత్యనారాయణ,కిరణ్ బాబు, దశరథలతో కలిసి నిందితుడైన బిస్తూ రమేష్ ను కొండమల్లేపల్లి బస్టాండ్ ప్రాంగణంలో పట్టుకొని విచారించగా అతను రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 వైన్ షాపులలో దొంగతనాలకు పాల్పడినట్లు ఒప్పుకున్నాడు నిందితుడైన బిస్తు రమేష్ వద్ద నుండి 1,85,000 నగదును పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ, గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు బుధవారం కొండమల్లేపల్లి సిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ కేసును జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, దేవరకొండ డిఎస్పి గిరిబాబు పర్యవేక్షణలో నల్లగొండ జిల్లా సిసిఎస్ పోలీసులు ఇన్స్పెక్టర్ సోమ నరసయ్య మరియు సిబ్బంది కొండమల్లేపల్లి సిఐ ధనుంజయ గుర్రంపోడు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితుడుని పట్టుకున్నందుకు జిల్లా ఎస్పీ అభినందించారు మరియు రివార్డులు అందజేశారు.

## షేక్ సయ్యద్ బాబాను పరామర్శించిన నాగులవంచ తిరుపతిరావు



సయ్యద్‌బాబాను పరామర్శించిన మండల బిఆర్ఎస్ అధ్యక్షులు తిరుపతి రావు

గుర్రంపోడు:నవంబర్ 20(నేటి దర్శిని): గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గుర్రంపోడు మండల కేంద్రానికి చెందిన నాగార్జునసాగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మైనారిటీ సంయుక్త కార్యదర్శి షేక్ సయ్యద్ బాబాను బుధవారం గుర్రంపోడు మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగులవంచ తిరుపతిరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందజేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలలో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని త్వరలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ నాయకులు మేడి లింగయ్య,వనమాల మహేందర్, కుందారపు యాదగిరి, షేక్ మునీర్,నజీర్,సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో ఘనంగా కాంగ్రెస్ సేవాదళ్ 100వ వార్షికోత్సవ వేడుకలు



ఏఐసిసి తెలంగాణ ఇంచార్జి దీపదాస్ మున్షి తో మల్ రెడ్డి రాంరెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న మల్ రెడ్డి రాంరెడ్డి

నాంపల్లి,20నవంబర్ (నేటి దర్శిని): గాంధీ భవన్‌లో టీపీసీసీ సేవాదళ్ ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ 100 సంవత్సరాల వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ గారి అధ్యక్షతన, అఖిల భారత కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు లాల్జీ దేశాయ్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సేవాదళ్ చరిత్రకు మరియు సేవాదళ్ నాయకుల త్యాగాలకు గౌరవ సూచకంగా ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా మల్ రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ సేవాదళ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తి కావడం గొప్ప గర్వకారణమని, సేవాదళ్ నాయకుల కృషిని గుర్తించడం అవసరమని అభిప్రాయపడ్డారు. 1923లో కాకినాడలో జరిగిన కాంగ్రెస్ సమావేశంలో సరోజినీ నాయుడు ప్రతిపాదనతో హిందుస్థానీ సేవాదళ్ ఏర్పడింది. తరువాత, డిసెంబరు 28, 1923న డాక్టర్ నారాయణ సుబ్బారావు హార్దికర్ నేతృత్వంలో దీనికి కాంగ్రెస్ సేవాదళ్ గా పేరు మార్చబడింది. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మొదటి అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపదాస్ మున్షి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎంపీ వి. హనుమంత రావు, టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు కేకే తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో శ్రీ వాసవి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే వేముల వీరేశం



**నకిరేకల్,20నవంబర్(నేటిదర్శిని):** నకిరేకల్ పట్టణంలోని మూసీ రోడ్డులో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం బుధవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో వేదమంత్రాలతో వేదపండితులు పూజలు నిర్వహించగా, ఎమ్మెల్యే వీరేశం తమ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారికి ప్రణామాలు చేసి ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, "ఆర్యవైశ్య సంఘం చేపట్టిన ఈ ప్రతిష్ఠ మహోత్సవం సమాజానికి ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి వేడుకలు భక్తుల భవసందేహాలను తొలగించి ఆధ్యాత్మిక శాంతి అందిస్తాయి," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆర్యవైశ్య సంఘం సభ్యులు, వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక అలంకరణలో ముస్తాబైన అమ్మవారి దర్శనం భక్తులను ఆకట్టుకుంది. సమర్పించిన మహా ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.

## వాటర్ వర్క్స్ అధికారులతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సమావేశం



**సరూర్‌నగర్,20 నవంబర్ (నేటి దర్శిని):** సరూర్‌నగర్‌లో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వాటర్ వర్క్స్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శివారు ప్రాంతాల్లో మంచినీటి సరఫరా, డ్రైనేజీ సమస్యలపై ప్రధానంగా చర్చ జరిగింది. ప్రతీ ఒక్క ఇంటికి నిరంతరమైన నీటి సరఫరా అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. "రాబోయే 30 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ట్రంక్ లైన్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి. ఈ పనుల్లో ఏ మాత్రం అలసత్వం లేకుండా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలి," అని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. మంచినీటి సమస్యలు నివారించేందుకు కొత్త నిధులను కేటాయించాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. సమావేశంలో స్థానిక నాయకులు, వాటర్ వర్క్స్ అధికారులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. త్వరలోనే సర్వే పూర్తి చేసి పనులను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.

## కురుమల అభివృద్ధికి కృషి చేస్తా కార్పొరేటర్ బన్నాలగీత



**ఉప్పల్,నవంబర్ (నేటి దర్శిని):** కురుమల అభివృద్ధికి కృషి చేస్తానని కార్పొ ంటర్ బన్నాల గీత అన్నారు. ఇటీవల నూతనం గా ఎన్నికైన కురుమ సంఘం సభ్యులు బుధవారం బన్నాల గీత ప్రవీణ్ను కార్పొరేటర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గొంగడి, రుమాలుతో సన్మాం చారు. కురుమల వైకుంఠధామంలో బాత్రూం లు శిథిలావస్థకు చేరడంతో నూతన బాత్రూం ల నిర్మాణానికి రూ.20 లక్షల కేటాయించినం దుకు కార్పొరేటర్కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గీతా ప్రవీణ్ మా ట్లాడుతూ.. కురుమల అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందిస్తానన్నారు. కురుమలవైకుంఠధామం అభివృద్ధి కోసం మరిన్ని నిధులు వెచ్చిస్తానని హామీ ఇచ్చారు. డివిజన్ లో బీరప్ప ఆలయంలో నిర్మించబోయే భవనానికి సహకరిస్తానని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో వెలుగు గుట్ట ఆలయ కమిటీ చైర్మెన్ జన్ని రఘు కురుమ, రాష్ట్ర కార్యదర్శి మల్లేష్ కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు వెంకటేష్ కురుమ, కార్యనిర్వాహక అధ్యక్షులు బర్ల కృష్ణ తదితరులున్నారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

**కీసర,నవంబర్20(నేటి దర్శిని):** లారీ ఢీకొని వ్యక్తి మృతి మృతిచెందిన సంఘటన బుధవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కీసర సీఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం... కీసర ఔటర్ రింగ్ రోడ్డు ఏక్సిట్ 8 రోడ్డు వద్దనాగారం మున్సిపాలిటీ,రాంపల్లి గ్రామానికి చెందిన వారిమాట్ల ఏలేంద్ర (35) ఎలక్ట్రిక్ స్కూటీ పైన వెళ్తుండగా లారీ వెనుక నుండి అతివేగంగా వచ్చి స్కూటీకి ఢీకొట్టింది. దీంతో లారీ అతడి పైనుండి వెళ్లడంతో రెండు కాళ్లకు గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కీసర పోలీస్ లు సంఘటన స్థలాన్నికి వెళ్లి క్షతగాత్రుడిని హాస్పిటల్కు తరలించగా డాక్టర్లు పరీక్షించి చనిపోయినట్లు నిర్ధారించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కీసర సీఐ వెంకటయ్య తెలిపారు.

# ఓటీటీ ప్లాట్‌ఫాంపైకి ఒకేసారి ఇద్దరు హీరోయిన్లు

## ఆ ఇద్దరు భామలపై విరుచుపడ్డ నెటిజన్లు



సమంత, నయనతార ఇద్దరు టాప్ హీరోయిన్లే. ఇద్దరినీ తమ తమ అభిమానులు సౌతిండియా లేడీ సూపర్ స్టార్‌లుగా పిలుచుకుంటారు. అంత బాగానే ఉంది కానీ.. తాజాగా ఈ ఇద్దరు ముద్దుగుమ్మలు టాప్ ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో ఒకరు వెబ్ సిరీస్‌తో మరొకరు డాక్యుమెంటరీతో ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. అయితే ఈ రెండిటికి పబ్లిసిటీ పీక్‌లో లభించిన రిజల్ట్ మాత్రం గొప్పగా రాలేదు. ఈ నేపథ్యంలోనే నెటిజన్లు ఈ ఇద్దరి భామలపై విరుచుకుపడుతున్నారు. ఇంతకీ ఏమైందంటే.. సమంత మయోసైటిస్‌తో ఆవేదన చెందుతూ సోషల్ మీడియాలో హైలెట్‌గా నిలుస్తున్న సమయంలోనే 'సిటాడెల్ హనీ బన్నీ' సిరీస్‌తో ముందుకొచ్చింది. అయితే ఈ సిరీస్ పెద్దగా ఎలాంటి ఇంపాక్ట్ చూపలేక పోయింది. అనారోగ్య సమస్యలున్నా సమంత ఈ సిరీస్ కోసం ఫిజికల్‌గా ఎంతో కష్టపడి పోరాట సన్నివేశాలను చేసింది. కానీ, సమంత చేసిన ఫైట్స్ సీన్స్ కంటే ఇందులోని ఆమె వరణ్ ధావన్‌తో కలిసి నటించిన ఒకటిరెండు రొమాంటిక్ సన్నివేశాల గురించిన ప్రస్తావనే ఎక్కువగా జరిగింది. దీంతో కొందరు సమంతని పబ్లిసిటీ ఫుల్, రిజల్ట్ నిల్ అంటూ ట్రోల్ చేస్తున్నారు. మరోవైపు, ప్రస్తుతం ట్రెండింగ్‌లో ఉన్న నయనతారకి కూడా సేమ్ పరిస్థితి ఏర్పడింది. ధనుష్ కాంట్రవర్సీతో అందరి దృష్టి ఆమెపై పడింది. ఈ నేపథ్యంలోనే ఆమె నెట్ ఫ్లిక్స్ డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' రిలీజ్ అయ్యింది. దీనికి పలు సెలబ్రిటీలు మద్దతు తెలిపిన క్రిటిక్స్, ఆడియెన్స్ మాత్రం తీసి అవతల పడేశారు. అసలు పెళ్లి క్యాసెట్‌ను ఓటీటీకి అమ్మాలన్న చీప్ ఆలోచన నయనతారకు ఎందుకు వచ్చిందని నెటిజెన్స్ ట్రోల్ చేస్తున్నారు.

# 29 సంవత్సరాల వైవాహిక జీవితానికి ముగింపు



ప్రముఖ సంగీత దర్శకుడు, ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ తన భార్య సైరా భానుతో విడిపోతున్నట్లు ప్రకటించారు.దాదాపు 29 సంవత్సరాల వైవాహిక జీవితా నికి ముగింపు పలికారు.అదే సమయంలో ఏఆర్ రెహమాన్ టీమ్‌లోని బాసిస్ట్ మోహిని దే సైతం భర్త మార్క్‌తో విడిపో తున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. ఈ మేరకు సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొంది. ఏఆర్ రెహబాన్ దంపతులు విడిపో యిన విడిపోతున్నట్లుగా ప్రకటించిన కొద్దిగంటల్లోనే మోహిని సైతం డివోర్స్‌పై ప్రకటన చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మోహిని, మార్క్ సంయుక్త ప్రకటనలో పరస్పర అవగాహన ఈ నిర్ణయానికి వచ్చామని తెలిపారు. అయినా ఇద్దరం మంచి స్నేహితులుగా ఉంటామని.. జీవితంలో భిన్నమైన విషయాలను కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ముందుకు సాగేందుకు పరస్పర అంగీకారంతో విడిపోవడమే ఉత్తమమైన మార్గమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మద్దతుగా నిలిచిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు. మోహిని కోల్‌కతా నివాసి కాగా.. ఆమె బాస్ ప్లేయర్. ప్రపంచ వ్యాప్త ంగా 40కిపైగా షోల్లో ఏఆర్ రెహమాన్ తో కలిసి ప్రదర్శనలు ఇచ్చింది. ప్రస్తుతం ఆమె వయసు 29 సంవత్సరాలు. ఇక ఏఆర్ రెహమాన్ 1995లో సైరా భానును వివాహం చేసుకున్నారు. ఈ దంపతులకు ఖతీజా, రహీమా, అమీన్ అనే ముగ్గురు పిల్లలు ఉన్నారు. ముగ్గురు పిల్లలకు పెళ్లయ్యింది. వైవాహిక బంధంలో ఏర్పడిన భావోద్వేగ క్షణం తర్వాత ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు ఏఆర్ రెహమాన్ న్యాయవాది తెలిపారు. ఒకరిపై ఒకరికి అమితమైన ప్రేమ ఉన్నా.. ఉద్రిక్తలు, ఆందోళనలు వారి మధ్య గ్యాప్‌ను పెంచాయని.. ఆ అగాధాన్ని పూడ్చేందుకు ఎవరు కూడా సిద్ధంగా లేరన్నారు.

# ఇక థియోటర్ల ముందు సినిమా రివ్యూలకు నో




ఇటీవల కాలంలో థియేటర్ల ముందు యూట్యూబ్ ఛానళ్లు, కొందరు నెటిజన్లు రివ్యూలు ఇవ్వడం ఎక్కువైపోయిందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. అయితే ఈ హడావుడి రివ్యూలు సినిమా ఫలితంపై ప్రభావం చూపిస్తున్నాయని తమిళ్ ఫిల్మ్ యాక్టివ్ ప్రొడ్యూసర్స్ అసోసియేషన్ అభిప్రాయపడింది. ఇలాంటి రివ్యూలను కట్టడి చేసేందుకు కీలక నిర్ణయం తీసుకుంది.సినిమా సమీక్ష పేరుతో వ్యక్తిగత దాడులు.. విద్వేషాలను రెచ్చగొట్టడాన్ని ఖండిస్తూ.. సుదీర్ఘ సందేశాన్ని పోస్ట్ చేసింది. రివ్యూలు ఈ ఏడాది విడుదలైన చాలా సినిమాలపై ప్రభావం చూపించాయి. వీటిలో ప్రముఖంగా ఇండియన్ 2, వెట్టైయాన్, కంగువపై పబ్లిక్ టాక్, యూట్యూబ్ ఛానెళ్లు ఇచ్చే విశ్లేషణలు ఎంతో ప్రభావం చూపించాయి. సినీ పరిశ్రమకు తలనొప్పిగా మారుతున్న ఈ సమస్యను నివారించేందుకు అన్ని సంఘాలు కలిసి రావాలి. థియేటటర్ యజమానులు యూట్యూబ్ ఛానెళ్లను సినిమా థియేటర్ల ప్రాంగణంలోకి అనుమతించకూడదు. ఫస్ట్ డే.. ఫస్ట్ షో సమయంలో థియేటర్ల వద్ద పబ్లిక్ రివ్యూలను అనుమతించవద్దు. రివ్యూల పేరుతో నటీనటులు, దర్శకనిర్మాతలపై వ్యక్తిగత విమర్శలను ఖండిస్తున్నాం. ఇకపై ఇలాంటివి చేస్తే ఒప్పుకునేది లేదని హెచ్చరించింది.

# కేసు విచారణకు రాంగోపాల్ వర్మ డుమ్మా

## 25న విచారణ కావాలని మళ్లీ నోటీసులు



ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మపై ప్రకాశం జిల్లా మద్దిపాడు పీఎస్‌లో కేసు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ కేసులో విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. డుమ్మా కొట్టాడు. ఈ నేపథ్యంలో పోలీసులు వర్మకు మరోసారి నోటీసులు జారీ చేశారు. ఈ నెల 25న విచారణకు హాజరుకావాలని పోలీసులు నోటీసుల్లో పేర్కొన్నారు. అంతకుముందు తాను సినిమా షూటింగ్‌లో బిజీగా ఉండటం వల్ల విచారణకు రాలేనని ఒంగోలు రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీకాంత్ బాబుకు వాట్సాప్‌లో మెసేజ్ పెట్టాడు వర్మ. విచారణకు సహకరిస్తానని చెప్పిన వర్మ పోలీసులను వారం రోజుల గడువు కోరాడు. వ్యూహం సినిమా సమయంలో టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, నారా బ్రాహ్మణిలను కించపరిచేలా రామ్ గోపాల్ వర్మ సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెట్టినందుకు గాను మద్దిపాడు టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి రామలింగం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు పోలీసులు వర్మపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో విచారణకు హాజరుకావాల్సిందిగా ఏపీ పోలీసులు వర్మకు నోటీసులు ఇవ్వగా.. మంగళవారం వర్మ కోర్టుకు హాజరుకావాల్సి ఉంది.

# రామ్‌పోతినేని సరసన నటిస్తున్న భాగ్య శ్రీ బోర్సే



టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు డైరెక్షన్‌లో సినిమా చేస్తున్నాడని తెలిసిందే. ఈ మూవీ పూజా కార్యక్రమాన్ని నవంబర్ 21న నిర్వహిస్తున్నట్టు ప్రకటిస్తూ మేకర్స్ విడుదల చేసిన ప్రీ లుక్‌లో సైకిల్‌ను తోసుకుంటూ వెళ్తూ క్యూరియాసిటీ పెంచుతున్నాడు రామ్. 22గా వస్తోన్న ఈ మూవీకి సంబంధించి తాజాగా హీరోయిన్‌ను పరిచయం చేశారు మేకర్స్. ఈ చిత్రంలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. అందమైన ప్రయాణం లో భాగమవుతున్న భాగ్యశ్రీబోర్సేకు స్వాగతం పలుకుతూ మేకర్స్ విడుదల చేసిన స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. టాలీవుడ్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. రవితేజ నటించిన మిస్టర్ బచ్చన్‌తో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పిన భాగ్య శ్రీ బోర్సే.. ఈ సినిమాలో అందాలు ఆరబోసినా బాక్సాఫీస్ వద్ద సినిమా ఢీలా పడిపోయింది. మరి రామ్ సినిమాతోనైనా బ్రేక్ వస్తుందేమో చూడాలంటున్నారు సినీ జనాలు.

# చైనాలో విజయ్ సేతుపతి చిత్రం మహారాజ



కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి కాంపౌండ్ వచ్చిన చిత్రం మహారాజ. కురంగు బొమ్మై ఫేం నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50గా వచ్చిన ఈ చిత్రం జూన్ 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలై వసూళ్ల వర్షం కురిపించింది. మహారాజ 28 రోజుల థియాట్రికల్ రన్ తర్వాత పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం నెట్‌ఫ్లిక్స్‌లోకి కూడా జులై 12న డిజిటల్ డెబ్యూ ఎంట్రీ ఇచ్చి.. ఇప్పటికే నెట్‌ఫ్లిక్స్ గ్లోబల్ చార్ట్స్‌లో టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచింది. చాలా రోజుల తర్వాత మరోసారి వార్తల్లో నిలిచింది. మహారాజ ఇక చైనీస్ భాషలో సందడి చేయనుంది. చైనాలో భారీ స్థాయిలో విడుదలవుతూ అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకోబోతుందన్న వార్త ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. తాజా సమాచారం ప్రకారం మహారాజ నవంబర్ 29న చైనా వ్యాప్తంగా 40 వేలకుపైగా స్క్రీన్స్‌లలో విడుదల కానుంది. చైనా ఫిలిం ప్రొడక్షన్ కంపెనీ అలీబాబా పిక్చర్స్‌తో భాగస్వామ్యమవుతూ చైనాలో భారీ సంఖ్యలో విడుదల చేస్తున్న భారతీయ సినిమాగా మహారాజ నిలువనుంది. మరి తెలుగు సినిమాను చైనా ప్రేక్షకుల ఎలా రిసీవ్ చేసుకుంటారనేది సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు






హాలీవుడ్ సూపర్ హిట్ బ్లాక్ బస్టర్స్ ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది 'ది లయన్ కింగ్'. ఈ క్రేజీ ప్రాజెక్టుకు ప్రీక్వెల్‌గా వస్తోంది 'ముఫాసా: ది లయన్ కింగ్'. ఇక ఈ మూవీ తెలుగు వర్షెన్‌లో ముఫాసా పాత్రకు టాలీవుడ్ స్టార్ మహేశ్ బాబు వాయిస్ ఓవర్ అందించిన విషయం తెలిసిందే. ఈ మూవీ డిసెంబర్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ రిలీజ్ కౌంట్ డౌన్ మొదలైంది. ఈ విషయాన్ని తెలియజేస్తూ.. మహేశ్ తాజాగా ఎక్స్‌లో 'హకునా.. మటాటా' అంటూ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. మరో నెల రోజుల్లో ఈ మూవీ రిలీజ్ కాబోతోందని.. ముఫాసాను చూసేందుకు సిద్ధంగా ఉండండి అంటూ రాసుకొచ్చారు. ఈ మేరకు ట్రైలర్‌ను ఈ ట్వీట్‌కు జతచేశారు. ప్రస్తుతం మహేశ్ ట్వీట్ వైరల్‌గా మారింది.

# మాలీవుడ్ మల్టీస్టారర్ కోసం మమ్ముట్టి, మోహన్‌లాల్



మాలీవుడ్ నుంచి పాన్ ఇండియా స్టార్ ఇమేజ్ ఉన్న లీడింగ్ హీరోల్లో మమ్ముట్టి, మోహన్ లాల్ టాప్‌లో ఉంటారని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ల కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుంది. సిల్వర్ స్క్రీన్‌పై అలాంటి సందడి కనిపించే టైం రాబోతుంది. మహేశ్ నారాయణన్ డైరెక్షన్‌లో రాబోతున్న ఈ మల్టీస్టారర్ ప్రాజెక్ట్ షూటింగ్ దశలో ఉన్న విషయం తెలిసిందే. ఈ మూవీ 150వ రోజు షూటింగ్ శ్రీలంకలో కొనసాగుతోంది. ఈ చిత్రంలో స్టార్ యాక్టర్లు ఫహద్ ఫాసిల్, కుంచకో బోబన్, నయనతార, ఆంటోజోసెఫ్, రెంజిపానికర్, షాహిన్ సిద్దిఖీ, దర్శన్ రాజేంద్రన్, ప్రకాశ్ బెలవడి ఇతర లీడ్ రోల్స్ లో నటిస్తున్నారు. శ్రీలంకలోని గ్రీనరీలో షూటింగ్ స్పాట్‌కు సంబంధించిన స్టిల్స్‌తోపాటు మమ్ముట్టి అండ్ మోహన్ లాల్ టీం ఫోటోలు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.